
# మహేశ్వర్రావు మార్కెటింగ్

– ఆర్.ఎస్. హైమవతి




‘‘ఏమండీ! నాకివాళ ఇంట్లో పనుంది. అమ్మాయి, అల్లుడు వాళ్ళు వస్తున్నారు కదా! కాస్త అలా మార్కెట్‌కెళ్ళి ఓ నాలుగైదు కూరలు, టమేటోలు, కొత్తిమీర, పచ్చిమెరపకాయలు, అల్లం అవీ పట్రండి’’ అంది మహేశ్వరరావుతో మైథిలి.

‘‘ఇప్పుడు క్రికెట్ మేచ్ వస్తుంది టివిలో ఇప్పుడు నన్ను బైటకి వెళ్ళమంటావేమిటి? కావాలంటే క్రికెట్ చూస్తూ ఇంట్లో పన్లేవో చెప్పు. నేను చేస్తాను. ఆ మార్కెట్ పనేదో నువ్వు చూసుకో!’’

‘‘ఏడ్చినట్టుగా వుంది. ‘ఒండవే బుడ్డీ!’ అంటే ‘కుండట్టుకు నీళ్ళకెళ్తాను’ అందిట వెనకటికి మీలాంటిదే! ఆ క్రికెట్ మేచ్ ఎప్పుడూ ఉండేదే గాని అది ఎక్కడికీ పోదు. మీరు ఓసారి అలా మార్కెట్‌కి వెళ్ళి కూరలు కొనుక్కురండి. ఎంత సేపు? ఓ అరగంటలో వెళ్ళి వచ్చేసి చూసుకోండి క్రికెట్ మేచ్. ఈ లోపల వాళ్ళేమీ కొట్టి ఏడవర్లెండి. ఇంట్లో సద్దుళ్ళు, దులపడాలు మీరేం చెయ్యగలరు?’’

‘‘అబ్బ! తప్పదంటావా? నాకు అలవాటు లేదే! మార్కెట్‌కి నేను వెళ్ళి కొన్ని సంవత్సరాలైంది. నువ్వు చెప్పినవన్నీ జ్ఞాపకముంటాయో లేదో? మర్చిపోతే మరి నన్నేమీ అనకు.’’ అన్నాడు.

‘‘మీ సంగతి నాకు తెలియదా? అందుకే కావలసినవన్నీ ఇదిగో ఈ కాయితంలో రాశాను. డబ్బులు జేబులో పెట్టాను. ఇదిగో సంచీ! ఇక వెళ్ళండి. వెళ్తూంటే అదే అలవాటవుతుంది. ఎప్పుడూ నేనే వెళ్ళాలంటే కుదురుతుందా?’’ అంది మైథిలి.

ఇక తప్పదన్నట్లు పాంటు, షర్టు వేసుకొని చెప్పులేసుకుని, సంచీ తీసుకుని బయల్దేరాడు మహేశ్వరరావు.

• • •

మహేశ్వరరావు తల్లిదండ్రులకి ఇతడొక్కడే కొడుకు. తండ్రి ఇతడి చిన్నప్పుడే చనిపోయాడు. తండ్రి లేని పిల్లవాడని తల్లి గారంగా ఏపనీ చెప్పకుండా పెంచింది. అతడు తన చదువేమో, తనేమో! వేళకి వచ్చి తినడం, చదువుకోడం, పడుకోడం. చదువవగానే ఉద్యోగం వచ్చింది బ్యాంక్‌లో. అప్పటినించీ ఆఫీసు, ఇల్లు. ఆఫీసులో డెబిట్‌లు, క్రెడిట్‌లు చూడడం, ఇంట్లో టీవీ,

## సన్నీడియోల్ సంపాదన




రాజ్‌కుమార్ సంతోషీ సినిమా 'దామిని'లో సన్నీ చేసిన యాక్టింగ్‌కి నేషనల్ అవార్డు రావడం మనందరికీ తెలిసిందే. ఆ తరువాత తన రెమ్యూనిరేషన్‌ని పెంచేసాడు. అయితే చాలా ఫ్లాపుల తరువాత మళ్ళీ సన్నీ డియోల్ పుంజుకుని లేటెస్ట్‌గా 'గదర్' కాంట్రవర్సీ చూసి తన రేటు మరింత పెంచేసాడు. బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం తీసుకునే వ్యక్తిగా అందరూ చెప్పుకుంటున్నారు. ఇప్పుడతని రేటు ఒక్కో సినిమాకి ఆరుకోట్లట. సో...అతనిపై ఇంట్రెస్టు ఉన్నవాళ్ళు మాత్రం అంత పే చేయాల్సిందే!

## పూర్ అమీషా

అదేంటో మరి! అమీషాపటేల్ నటించిన మూడు సినిమాలూ సూపర్‌హిట్టే. అయినా ఆ క్రెడిట్ అంతా హీరోలకే దక్కింది. ఆమెని గుర్తించిన నాథుడే లేడు ఇండస్ట్రీలో. నేను చేసిన తప్పేంటి? నన్నెవరూ పట్టించుకోరేం? అని అందరినీ నిలదీస్తోంది అమీషా. అదే కరీనా అయితే ఒకే ఒక్క సినిమాలో నటించి పాపులర్ అయిపోయింది. ఆమెకి ఉన్నన్ని తెలివితేటలు అమీషాకి లేవేమో మరి! ఎంతయినా ఆమె కపూర్ ఫ్యామిలీ నుండి వచ్చిందిగా!

-విరజ




పేపరు.. అదే అతడి ప్రపంచం. తరవాత దగ్గిర సంబంధం చూసి పెళ్ళి చేసి కన్ను మూసింది అతడి తల్లి.

కాపరానికి వచ్చిన దగ్గర్నించీ మైథిలే ఇంట, బైట అన్ని పన్లూ చూసుకుంటోంది. జీతం కొంత ఆఫీసులో డిపాజిట్ చేసి కొంత ఇంటికి తెచ్చిపెడతాడు. అందులోంచి ఆవిడకి కావలసినప్పుడు ఆవిడ, తనకి కావలసినప్పుడు తను వాడుకుంటారు. ఎవరు వాడినా ఎప్పటికప్పుడు ఎకౌంటు రాస్తారు. నెలాఖరున ఇంటి తాలూకు జమా ఖర్చులన్నీ మైథిలే చూసుకుంటుంది.

''వచ్చే నెల పండగలున్నాయి డబ్బు మామూలుగా తీసుకొస్తే సరిపోదు. ఎక్కువ కావాలి. బట్టలు అవీ కొనాలి.'' అని మైథిలి చెప్తుంది. ఆమె అనవసరంగా ఖర్చు పెట్టదని అతడికి తెలుసు. అవసరమైన ఖర్చులే పెడ్తుందని అతడికి తెలుసుకనుక కొంచెం ఎక్కువ తెస్తాడు మళ్ళీనెల. అందులో జాగ్రత్తగా అవసరమైనంత మేరకు అనవసరం ఖర్చులు పెట్టకుండా సర్దుతుంది మైథిలి.

అతడి పాంట్లు, షర్టులు, లుంగీలు వగైరా అన్నీ కూడా ఆమే కొనడంవల్ల అతడికి అవి ఎంత ఖరీదో తెలియదు. భార్య చెప్పినా అతడు వినిపించుకోడు. అది అంత ముఖ్యమైన విషయమా? అన్నట్లు పరధ్యాన్నంగా ఏ పేపరో చూస్తూ వుంటాడు. పదిసార్లు భార్య రెట్టించి చెప్తే–

''అబ్బ! సొద పెట్టకు. ఏదో కొన్నావుగా! ఎంతయితేనేం? ఎకౌంటురాయి. నాకేం చెప్పకు'' అంటాడు. అందుకే ఆమె కూడా భర్తకి ఏమేమి ఎంతెంత ఖరీదులో చెప్పడం మానేసింది.

ఆఫీసులో కూడా మహేశ్వరరావు తన పనేమో, తానేమో, అన్నట్లుంటాడు. ఎవరితోనూ కబుర్లు పెట్టుకోడు. అతడికి స్నేహితులు కూడా యించుమించు లేరనే చెప్పాలి.

చుట్టాలెవరిళ్ళకీ అతడు వెళ్ళడు. వెళ్ళినా ఏ ఫంక్షన్‌కో వెళ్ళి అంటీ ముట్టనట్లుండి అయిపోగానే వచ్చేస్తాడు. అందుకే ఈ మార్కెట్లో రేట్లు వ్యవహారం ఏదీ అతడికి తెలియదు. పిల్లల ఆరోగ్యం, స్కూళ్ళు, కాలేజీలు, జీతాలు అన్నీ ఆవిడ, పిల్లలు చూసుకోడమేగాని అతడికేం పట్టేది కాదు. ''పిల్లలకి స్కూలు ఫీజు కట్టాలి. కాలేజీ ఫీజు కట్టాలి.'' అంటే, సరేనని ఉంటే బ్యాంకు నించీ తెచ్చి ఇవ్వడమో లేకపోతే లోన్ తీసి ఇవ్వడమో చేసేవాడు. అలాగే రోజులు గడిచిపోయాయి. అమ్మాయికీ, అబ్బాయికి పెళ్ళిళ్ళు కూడా అయ్యాయి. వాళ్ళిద్దరూ ఒకరు చెన్నైలోనూ, ఒకరు ఢిల్లీలోనూ వుంటున్నారు.

మహేశ్వర్రావు రిటైరయ్యాక విజయవాడలో ఒక చిన్న ఇల్లు కొనుక్కుని సెటిలయ్యాడు.

● ● ●

మహేశ్వర్రావు జేబులో చెయ్యిపెట్టి చూసుకున్నాడు. వంద రూపాయలనోటు తగిలింది. ''ఏమిటీ? ఈ పిచ్చిమాలోకం నాలుగు కూరలు తేవడానికి వంద రూపాయల నోటు పెట్టింది? చిల్లర లేదేమోలే!'' అనుకున్నాడు.

కూరల ఖరీదులు ఎంతవుంటాయో తెలియదు. మైథిలి బాగా బేరం చెయ్యండి. రేట్లు ఎక్కువ చెప్తారు అందిగా. సరే! బేరం చేద్దాం. అనుకున్నాడు. జేబులో వున్న లిస్టు మరోసారి చదువుకున్నాడు. తిన్నగా కూరగాయల షాపు దగ్గిరకి వెళ్ళి ఆగాడు. ఏ షాపులో చూసినా కూరలు చాలా ఫ్రెష్‌గా పచ్చివే కొనుక్కు తినేట్లున్నాయి.

తను హైస్కూల్లో చదువుతున్నప్పుడు ఓసారి అమ్మ కూరలకని పంపింది. ఆరోజు అమ్మకి జ్వరం వచ్చి మార్కెట్‌కి వెళ్ళలేకపోయింది. ఆరోజు తనే వెళ్ళి ఏదో ఒక కూర, పచ్చిమిర్చి, కొత్తిమీరి తెచ్చాడు. అమ్మ ఎంతో సంతోషించింది. ఆ సంఘటన అతడి మస్తిష్కంలో మెదిలింది.

''ఏం సార్! ఏం కూరలు తీసుకుంటారు?'' అంటూ షాపువాడు ప్లాస్టిక్ బుట్ట అతడి ముందర పెట్టాడు కావలసినవి ఏరుకోమన్నట్లుగా.

''వంకాయలు ఎలాగ?'' అన్నాడు వంకాయలు తీసి బుట్టలో వేస్తూ మహేశ్వర్రావు.

''కేజీ పదహారు రూపాయలండి'' అన్నాడు షాపువాడు.

మహేశ్వరరావుకి తను చిన్నప్పుడు వీశ వంకాయలు ఒక రూపాయికి తెచ్చినట్లు, కొత్తిమీరి, అల్లం, పచ్చిమిరపకాయలు అన్నీ కలిపి అర్ధరూపాయి, అమ్మ ఇచ్చిన రెండు రూపాయలలో ఆరోజు అమ్మకి తిరిగి అర్ధరూపాయి ఇచ్చినట్లు బాగా గుర్తుంది. అప్పుడు వీశ ఒక రూపాయి అంటే ఒకటిన్నర కేజీ. వీడేంటీ ఒక కేజీయే పదహారు రూపాయలంటాడు. అప్పుడు ఒక రూపాయి వీశయితే ఎంత పెరిగినా కిలో రెండు రూపాయలు ఉండాలి.

అవును. మైథిలి చెప్పింది కదా! వాళ్ళు బాగా ఎక్కువ చెప్తారు. బేరం చెయ్యాలి అని. అందుకే బేరం చెయ్యాలని నిర్ణయించుకున్నాడు.

''ఏమిటయ్యా? మరీ అంత ఖరీదు చెప్తావేంటి? వీశ రెండు రూపాయలు చేసుకో! ఓ వీశ వంకాయలు తీసుకుంటాను.'' అన్నాడు మహేశ్వరరావు.

ఆ షాపువాడు నోరెళ్ళబెట్టి ఇతడిని ఓ అడివి మృగాన్ని చూసినట్లు చూశాడు. కాసేపున్నాక తేరు కుని..

''ఏంటీ బాబూ! మళ్ళీ అడగండి. మీరేకాలం నించీ ఊడిపడ్డారు బాబూ. వీశ రెండు రూపా యలా? మీకు వీశలు, ఆ రేట్లు కావాలంటే మీరో ఏభై ఏళ్ళు వెనక్కెళ్ళండి బాబూ!'' అంటూ గట్టిగా అరుస్తూ నవ్వుతూ చేతిలోనించీ తను ఇచ్చిన ప్లాస్టిక్ బుట్ట లాక్కున్నాడు విసురుగా.

అప్పటికే షాపుదగ్గర నలుగురైదుగురు చేరారు. వాళ్ళంతా ఇతడిని ఎగాదిగా చూడ్డం, నవ్వుకోడం మొదలెట్టారు.

మహేశ్వర్రావుకి తల కొట్టేసినట్లయింది. ఛ! అసలు దీనికంతకీ కారణం ఆ మైథిలే! బేరం చెయ్యమని చెప్పిందిగాని, ఎంతెంత ఖరీదులు న్నాయో చెప్పలేదు. తను చిన్ననాటి అనుభవంతో అడిగితే వీళ్ళంతా తన్నే వింత పశువుని చూసినట్లు చూస్తున్నారు.

ఛ! ఛ! ఇక లాభం లేదని వడివడిగా నడిచి దూరంగా ఉన్న ఓ షాపు దగ్గిరకెళ్ళి వర్సగా లిస్టు చదివి కూరలన్నీ కేజీ చొప్పున వెయ్యమన్నాడు. షాపువాడు వేశాడు. కొత్తిమీర, పచ్చిమిరపకా యలు అన్నీ వేసేటప్పటికి మహేశ్వర్రావు వంద రూపాయలిచ్చాడు. ఆ షాపువాడు ఎగాదిగా చూసి ఇంకో ఏభై ఇవ్వమన్నాడు.

''అదేమిటయ్యా? ఇవన్నీ ఎంతెంత?'' అన్నాడు.

''టమేటోలు కేజీ ఇరవై రూపాయలండి. బెండ కాయలు పదహారు, వంకాయలు పద్దెనిమిది. అరిటికాయలు అరడజను పదిహేను, కొత్తిమీరి ఐదు రూపాయలు, పచ్చిమిర్చి కిలో పదిహేను'' వర్సపెట్టి చదువుతూంటే మహేశ్వర్రావుకి నోట మాటరాలేదు. బేరమాడే సాహసం చెయ్యలేదు.

''చూడు.. నాదగ్గిర వంద రూపాయలేవుంది. అవన్నీ తీసేసుకొని అరకేజీ చొప్పున వెయ్యి'' అన్నాడు మెల్లిగా తేరుకొని.

''మంచి బేరమే! ముందే చెప్పచ్చుకదా!'' అని తిట్టుకుంటూ వాడు అన్నీ మళ్ళీ అరకేజీ చొప్పున వేసి కొంచెం చిల్లర చేతిలో పెట్టాడు. ఇక వాడి దగ్గిర నోరెత్తకుండ ఇచ్చిందేదో పుచ్చుకుని వడివ డిగా ఇల్లు చేరుకున్నాడు మహేశ్వరరావు.

ఇంటికి వస్తూనే విసురుగా కూరల సంచీ ఓ మూల పడేశాడు. జేబులో కాస్త చిల్లర టేబుల్ మీద పడేశాడు. భర్తలో ఆ విసుగు, కోపం చూసిన మైథిలి ఏదో జరిగిందని గ్రహించింది.

''ఏమైందండీ? ఏమిటలా వున్నారు?''

''ఏమైందేమిటి? నా బొంద! కూరలు ఎంతెంత ధరలుంటాయో చెప్పి ఏడవచ్చుకదా! పైగా వాళ్ళు ఎక్కువ చెప్తారు. మీరు బాగా బేరం చెయ్యాలి. అని సలహా ఇచ్చావాయె. అందుకే బేరం చేశాను. అయితే వాళ్ళంతా నన్ను ఓ జంతువుని, అడవి మృగాన్ని చూసినట్లు చూశారు. వెటకారంగా నవ్వారు.'' అన్నాడు అవమాన భారాన్ని తట్టుకోలే నట్లు ముఖంపెట్టి. ''ఇక ఎప్పుడూ నేను వెళ్ళను. నువ్వే తెచ్చుకో!'' అన్నాడు కోపంగా.

''మీరు ఎంతకడిగారేమిటి?'' అంది చిరున వ్వుతో మైథిలి.

''వాడు కెజి వంకాయలు పదహారు రూపా యలు చెప్పాడు. నేను వీశ రెండు రూపాయలకడి గాను'' అన్నాడు మహేశ్వర్రావు.

వింటూనే పగలబడి నవ్వింది మైథిలి. ''వీశ లెక్కలు, అణాల లెక్కలు ఎక్కడున్నాయండీ?'' అవన్నీ ఏనాడో పోయాయిగా! పైగా ఏ పాతకాలం వాడైనా వీశ లెక్కన ఇచ్చినా, వీశ వాడు చెప్పినరేటు ప్రకారం ఇరవై నాలుగు రూపాయలౌతుంది. మీరు ఏ ఇరవైకో అడిగుంటే ఇచ్చేవాడు. మరీ మీ చిన్నప్పటిరేటు ప్రకారం రెండు రూపాయలకెలా ఇస్తాడండీ? నేనెప్పుడు ధరలు చెప్పినా నాకేం చెప్పకు అంటారుగా! అందుకే చెప్పలేదు. వాడు మంచివాడు కనుక నవ్వి ఊరుకున్నాడు. మరో కోపి ష్టివాడైతే తిట్టి పంపేవాడు'' అంది మెల్లిగా నవ్వా పుకుంటూ.

అవమాన భారం నించీ మెల్లిగా తేరుకుంటున్న మహేశ్వరరావు తనెలా ఎక్కడ కూరలు కొన్నదీ వివ రించాడు.

''అరకిలో పచ్చిమిరపకాయలు ఏం చేసుకుం టాము? ఎంత ఫ్రిడ్జిలో పెట్టినా కుళ్ళిపోతాయి. మిగిలిన కూరలు అందరూ వచ్చినప్పుడు అరకిలో అయితే ఏం సరిపోతాయి? టమేటోలు అరకిలో ఏమూలకి వస్తాయి?'' అంది కూరలు విడదీస్తూ మైథిలి.

''ఇదిగో! ఊరికే సణక్కు. అందుకే నిన్నే వెళ్ళ మంటాను. సరిపోకపోతే రెండేసి కూరలు చెయ్యి. లేకపోతే మళ్ళీ నువ్వెళ్ళి మరో అరకిలో తెచ్చుకో. పచ్చిమిరపకాయలు కుళ్ళిపోతే కుప్పలో పొయ్యి'' అన్నాడు కోపంగా. అవమాన భారంతో ఉడికిపో తున్న మహేశ్వర్రావుకి భార్య మాటలు పుండుమీద కారం చల్లినట్లైంది.

భర్తలో ఏనాడూ చూడనంత కోపాన్ని చూసిన మైథిలి ముసి ముసిగా నవ్వుకుంటూ లోప లికెళ్ళిపోయింది. మీరెన్నడూ అతడిని మార్కెట్‌కి పంప లేదు. అలా మహే శ్వర్రావు మార్కె టింగ్ ముగిసింది.

★

## మేకప్

''అరవై తొమ్మిదో నెంబర్ బెడ్‌పై వున్న పేషెంట్‌కి స్పృహ వచ్చిందా? ఇప్పుడేం చేస్తోంది?'' అడిగాడు డాక్టర్.

''పాపం! ఆ దెబ్బ తగిలిన చేత్తోనే ముఖానికి మేకప్ వేసుకుంటోంది'' చెప్పింది నర్స్.

-శ్రీనివాస్ వఠ్ఠం (నారాయణఖేడ్)

## కేసులు

''అయ్యా వైద్యులుంగారూ! మీవద్దకు ఎలాంటి కేసులు వస్తుంటాయి?'' అడిగాడు ఆచారి, రామా నుజాన్ని.

''చైత్ర, వైశాఖముల్లో వడదెబ్బ కేసులు, శ్రావణ మాసంలో అజీర్తి, డయేరియా, భాద్రపద మాసంలో కడుపుబ్బరం కేసులు'' చెప్పాడు రామా నుజం.

## రచయిత

''రచనలు చేయడంకోసం ఏరికోరి అంత ఎత్తున్న కుర్చీ చేయించావా? ఎందుకు?'' సందేహం వెలిబు చ్చాడు సంపత్‌కుమార్.

''బాగా ఎదిగిన రచయితగా పేరు పొందాలని!'' కూల్‌గా చెప్పాడు కూర్మారావ్.

## అవార్డు

''మీ పిక్చర్‌కి బెస్ట్ ఫిలిం అవార్డు వచ్చిందా? అదెలా?'' ఆశ్చర్యపోయాడు విలేకరి.

''మా ఎడిటర్ కొత్తవాడు. తీసిన ఫిల్మ్‌లో మూడు వంతులు కట్‌చేసి మిగిలినదాన్ని ఎడాపెడా అతికించే సాడు. అసలు పిక్చర్ ఏమిటో అర్థం కాక ఆర్ట్ ఫిలిం అని అవార్డు ఇచ్చారు'' చెప్పాడు నిర్మాత.

## విన్నర్

''జావలిన్ త్రోలో అంత ఈజీగా విన్నర్ ఎలా కాగ లిగావ్?'' ప్రశ్నించాడు పోటీల నిర్వాహకుడు.

''పేపర్‌బోయ్‌గా చాలా సంవత్సరాలు పని చేసాను'' చెప్పాడు విజేత.

- చక్కా చెన్నకేశవరావు (నూజివీడు)

